**జాతీయ స్థాయికి ఎదిగి, జిల్లా ఉన్నతిని చాటండి !**

నిజామాబాద్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 20 (ప్రభాత వార్త): క్రీడలకు అకుంఠిత దీక్షతో నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ జాతీయస్థాయికి ఎదిగి ఇందూర్ గడ్డకు గర్వకారణం కావాలని జిల్లా విద్యాధికారి తోట చెంగయ్య ఉద్బోధించారు.......... ప్రారంభోత్సవానికి ముందు జరిగిన మార్చ్‌పాస్ట్ ప్రదర్శనలో రెండోస్థానంలో విజయ్ ఉన్నత పాఠశాల నిలిచింది.

**వార్త**
తేదీ 21-9-1999

**17/99**

**'క్రీడలతో శారీరక ఉల్లాసం'**

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 20 (న్యూస్ టుడే): క్రీడలు విద్యార్థులకు శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి చెంగయ్య అన్నారు. సోమవారం ఆయన నిజామాబాద్ జిల్లా క్రీడా అథారిటీ మైదానంలో అర్బన్ జోన్ క్రీడలను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు........ పోటీల సందర్భంగా జరిగిన మార్చ్ పాస్ట్‌లో విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి లభించింది.

**ఈనాడు**
తేదీ 21-9-1999

**18/99**

**విజయాల ప్రవాహంలో విజయ పాఠశాల**

నిజామాబాద్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): స్పోర్ట్స్ అథారిటీ మినీ స్టేడియంలో జరుగుతున్న అర్బన్ జోన్ అంతర్ పాఠశాలల పోటీల రెండు రోజుల ఫలితాలు అందేసరికి స్థానిక విజయ్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికల ఖోఖో అంశంలో ప్రథమస్థానం, వాలిబాల్‌లో ద్వితీయస్థానం విజయాలబాటలో ముందున్నారు. సబ్‌జూనియర్ బాలికల విభాగంలో ఖో-ఖో అంశంలో విజయ్ పాఠశాల జట్టు ఇందూర్ ఉన్నత పాఠశాలపై సునాయాసంగా గెలుపొందింది.

**వార్త**
తేదీ: 22-09-1999

**19/99**

## మండలస్థాయి క్రీడా పోటీలో విజయ్ హైస్కూల్ ముందంజ



మండవ వెంకటేశ్వర రావు చేతుల మీదుగా షీల్డ్‌ను అందుకుంటున్న విజయ్ హైస్కూల్ విద్యార్థులు.

అర్సపల్లి, అక్టోబర్1 (ప్రభాతవార్త): ఈ నెల 24 నుండి 28 వరకు జరిగిన నిజామాబాద్ మండలస్థాయి క్రీడాపోటీల్లో విజయ్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో విజయం సాధించి పది షీల్డులతో పాటు, ఓవరాల్ టీమ్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ వసంత తెలిపారు. మార్చ్‌పాస్ట్‌లో ప్రథమ బహుమతి లభించగా, సబ్‌జూనియర్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో వాలీబాల్ కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతి, టేబుల్‌టెన్నిస్‌లో ద్వితీయ బహుమతిని గెలుపొందారు. అండర్-14 బాలుర విభా గంలో ఖో-ఖో ఆటలో ప్రథమ బహుమతి, అండర్-17 బాలికల విభాగంలో కబడ్డీ ఆటల్లో ప్రథమ వాలీబాల్, షటిల్ బ్యాట్ మెంటన్ ఖోఖోలయందు ద్వితీయస్థానం సాధించారు. అండర్-17 బాలుర విభాగంలో వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, ఖోఖో ఆటల్లో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. అండర్-14 బాలికల విభాగం అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్ నందు సుధారెడ్డి ప్రథమ, అనీల్ ద్వితీయ స్థానాలు పొందగా, డిస్కస్‌త్రోలో అనీల్ ప్రథమ, సుధ తృతీయ స్థానాలను సాధించారు. హైజంప్‌లో సుధ తృతీయ స్థానం పొందగా, 4×100 రిలేనందు సుధారెడ్డి, ప్రియాంక సంగీత, ప్రియాంకరాజ్‌లు, ద్వితీయ స్థానాలు గెలుపొందారు. అండర్-14 బాలుర విభాగంలో 1500 మీటర్ల నందు అభిలాష్ తృతీయ స్థానం అలాగే 4×100 రిలేనందు ఇర్ఫాన్, బాలకృష్ణ అభిషేక్ ఇ.యం.ఖాన్ తృతీయ స్థానం పొందారు. అండర్-17 బాలికల డిస్కస్‌త్రోలో స్రవంతి ప్రథమ షాట్‌పుట్ నందు రజిత ద్వితీయ 200 మీటర్ల నందు శైలజ ద్వితీయ 1500 మీటర్లలో సుకన్య తృతీయ, హైజంప్‌లో రజిత ద్వితీయ స్థానం పొందారు. 4×100 రిలే లో రజిత, రజని, శైలజ, సుకన్య తృతీయ స్థానా లను సంపాదించారు. అండర్-17 బాలుర విభాగంలో డిస్కస్‌త్రోలో నీలకంఠం ప్రథమ స్థానం సాధించగా జావలిన్‌నందు నీలకంఠం ప్రథమ స్థానాలను చరణ్ ద్వితీయ స్థానాన్ని పొందారు అలాగే 200 మీటర్లలో అనీల్ ప్రథమ రిజ్వాన్ ద్వితీయ స్థానాలను, 1500 మీటర్లలో అభిలాష్ ద్వితీయ విజయ్ తృతీయ 3000 మీటర్లలో అనీల్ తృతీయ స్థానం సాధించగా, హైజంప్‌లో అభిలాష్ ద్వితీయ, రవీంద్రస్వామి తృతీయ స్థానాన్ని గెలుపొందారు.

**వార్త**
తేదీ: 2-10-1999

**20/99**

**ఖోఖో పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు**

(స్పోర్ట్స్ కాంట్రిబ్యూటర్): నిజామాబాద్ అక్టో బర్ 24 (న్యూస్‌టుడే): సంగారెడ్డిలో ఈ నెల 29నుంచి 31వ తేదీవరకు జరిగే 35వ రాష్ట్రస్థాయి సీనియర్ (పురుషులు, స్త్రీలు) ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా ఇరు జట్ల వివరాలను జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి ఎ. వెంకటేశ్వర చౌదరి ఆదివారం నాడు వెల్లడించారు.............

మహిళల జట్టులో సంధ్య (విజయ్ పబ్లిక్ స్కూల్) ఎంపిక కాగా విజయ్ పబ్లిక్ స్కూలు పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి టీమ్ మేనేజర్‌గా వ్యవరిస్తున్నారు...... పురుషుల జట్టులో అభినవ్ (విజయ్ పబ్లిక్ స్కూల్) ఎంపికయ్యారు. స్టాండ్ బైగా, మురళీధర్ రెడ్డి (వేల్పూర్) టీం మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

**ఈనాడు**
తేదీ 25-10-1999.

**21/99**



Water Falls...

Art by:
G. Sai Bharadwaj-X A1
2005-06



Going to School...

Art by:
N. Suma - X A2
2005-06

**జాతీయ అవార్డుల ఆహ్వానితుల్లో అమృతలత**

నిజామాబాద్ నవంబర్ 3 (ప్రభాతవార్త ప్రతినిధి): శ్రీమతి ఇందిరాగాంధీ స్మారక చిహ్నంగా ఢిల్లీలోని గ్లోబల్ ఎకనామిక్ కౌన్సిల్ స్థాపించిన జాతీయ ఐక్యతా అవార్డు, బెంగుళూర్‌లోని ఇంటర్నేషనల్ ఇంటిగ్రిటీ, పీస్, ఫ్రెండ్‌షిప్ సొసైటీ స్థాపించిన ప్రియదర్శిని ఇందిరా అవార్డుల ప్రదానం సందర్భంగా నిర్వహించే సదస్సులకు హాజరుకావాలని నిజామాబాద్ గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి జి. అమృతలతకి ఆహ్వానాలు అందాయి. అవార్డుగ్రహీతల ఎంపిక కోసం ఆమె పేరు సిఫారుసుకు వీలుగా వ్యక్తిగత వివరాలు పంపాలని ఆసంస్థలు కోరాయి. ఇందిరా గాంధీ 81వ జన్మదినం సందర్భంగా ఢిల్లీలో నవంబర్ 3న 'స్వర్గీయ ఇందిరాగాంధీ జీవితం' సేవలపై జాతీయ స్థాయి సదస్సు గ్లోబల్ ఎకనామిక్ కౌన్సిల్ నిర్వహిస్తుంది. అలాగే బెంగుళూరులో నవంబర్ 19న సమైక్యతా, శాంతి, స్నేహంపై అంతర్జాతీయస్థాయి సదస్సును ఇంటర్నేషనల్ ఇంటిగ్రిటీ, ప్రెన్, ఫ్రెండ్‌షిప్ సొసైటీ నిర్వహిస్తోందని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి తెలిపారు.

**వార్త**
తేదీ 4-11-99

**22/99**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL

I am proud to be an ex-student of this institution. I have improved a lot by participating in all activities like sports and cultural events.

Thanks to each and every teacher and management for their support.



**M. Sandhya Rani,** B.Tech.
**D/o Sri M. Narayana**
**Batch : 1999-2000,**
**Adm.No.1671**



**XX TALENT SHOW**
**(17-11-1999)**

*Venue:*
*VHS, Nizamabad*



| | | |
|---|---|---|
| Chief Guest | : | **Sri CHALAPATHI RAO,**<br>*(Cine Artist)* |
| Presided by | : | **Sri T. CHENGAIAH,**<br>*(D.E.O, Nizamabad.)* |
| Guest of Honour | : | **Sri 'AAHUTHI' PRASAD,**<br>*(Cine Artist.)* |




*Chief Guest : Sri Chalapathi Rao, (Cine Artist)*
*Presided by, Sri T. Chengaiah, (D.E.O, Nizamabad.) &*
*Guest of Honour : Sri 'Ahuthi' Prasad, (Cine Artist.)*



*Chief Guest : Sri Chalapathi Rao, (Cine Artist)*
*Presided by, Sri T. Chengaiah, (D.E.O, Nizamabad.) &*
*Guest of Honour : Sri 'Ahuthi' Prasad, (Cine Artist.)*





*Chief Guest: Sri Chalapathi Rao, receiving memento from: Smt. Amrutha Latha.*




*Guests on the dais*

# విద్యా సముపార్జనలో తల్లితండ్రుల పాత్ర కీలకం

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 17 (ప్రభాతవార్త): మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల చదువుల్లో తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని ప్రముఖ సినీ నటుడు చలపతిరావు అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని విజయ్ హైస్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లల చదువుల విషయంలో గతంలో ఉపాధ్యాయులదే ప్రాముఖ్యత ఉండేదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చలపతిరావు అన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడం వరకే సరిపోతుందని ఇంట్లో తల్లిదండ్రులు వారి చేత చదివించి, హోం వర్క్‌లు చేయించవలసిన ఆవశ్యకత ఉందని అలా చేయడంవల్ల పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చలపతిరావు అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి టి. చంగయ్య ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు కేవలం

## సినీనటుడు చలపతి రావు

పాఠాలే కాకుండా నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయవలసిన ఆవశ్యకత ఉపాధ్యాయులపై ఉందని ఇది తప్పనిసరిగా ఉపాధ్యాయులు గ్రహించాలని, ఈర్ష్య, అసూయ, ద్వేషం మున్నగు అవగుణాలకు తావీయకుండా




కరుణ, దయ, దాతృత్వం పెంపొందే విధంగా బోధన చేయాలని చెంగయ్య కోరారు. కార్యక్రమంలో బహుమతి ప్రధాతగా పాల్గొన్న సినీ నటుడు ఆహుతీ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం కులమత వర్ణాలకు అతీతంగా తరగతికి ఒక పేద విద్యార్థిని ఎంపికచేసి సకల సౌకర్యాలు సమకూర్చి చదివించాలని కోరారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సినీ నటుడు చలపతిరావు, అహుతి ప్రసాద్ డి.ఇ.ఓ చెంగయ్య బహుమతులు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో విద్యాసంస్థల కార్యదర్శి అమృతలత అతిథులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**వార్త**

**తేదీ: 18-11-1999**

"Wise men learn by other men's mistakes, fools by their own"
***-H.G. Bohn.***

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL



I am very proud to be a part of my great school which makes good citizens. On the very first day of my college I remembered the school days & I recollected the memories of wearing uniform, tie & black shoes- a replica of *unity* and *one ness*.

**Mounika Zaveri**
**B.Com (Computer)**
**D/o Sri Mukesh Zaveri**
**Batch : 2002-03,**
**Adm.No.2287**

VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL



I remember still, Stanley Sir's asking questions and punishing if I could not answer….. I enjoyed the competition among my competitors both in studies and sports. And learning extra curricular activities was always fascinating. I am thankful to my institution for raising me above the crowd.

**Alakananda Rander**
**M.B.B.S - II year**
**D/o Dr. Kunj Biharilal Rander,**
**Batch : 2000-01,**
**Adm.No.2129**

### జాతీయ వాలీబాల్ పోటీల్లో నీలిమ

(స్పోర్ట్స్ కంట్రిబ్యూటర్): నిజామాబాద్ నవంబర్ 20 (న్యూస్‌టుడే): నిజామాబాద్ పట్టణానికి చెందిన వాలీబాల్ క్రీడాకారిణి నీలిమ జాతీయ వాలీబాల్ పోటీలో రాష్ట్ర సబ్ జూనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అంతర్‌జిల్లా వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న నీలిమ చక్కని ఆటతీరుతో సెలెక్టర్లను ఆకట్టుకొని జాతీయ పోటీలకు ఎంపికయింది. స్థానిక విజయ్ పబ్లిక్ 10వ తరగతి చదువుతున్న క్రీడాకారిణిని పాఠశాల ప్రిన్సిపాల్ టి. వసంత, కరస్పాండెంట్ ప్రభాదేవీ, వైస్ ప్రిన్సిపాల్ సుజాతలు అభి నందించారు. జాతీయ వాలీబాల్ పోటీలు ఈ నెల 17 నుంచి 20వవ తేదీ వరకు మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో జరుగుతున్న విషయం విదితమే. పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి ప్రోత్సాహంతో నీలిమ జాతీయ స్థాయి పోటీలకు ఎదిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

**ఈనాడు**
**తేదీ: 21-11-1999**

**24/99**



### జాతీయ వాలీబాల్ పోటీలకు నీలిమ ఎంపిక:



నిజామాబాద్ స్పోర్ట్స్ నవంబర్ 23 (ప్రభాత వార్త): హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన జిల్లా కేంద్రంలోని విజయ్ ఉన్నత పాఠశాలకు చెందిన నీలిమ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు ఎ.పి. వాలీబాల్ సంఘం ప్రకటించింది. వరుసగా మూడు సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన నీలిమకు ఈ ఏడాది జాతీయ పోటీలకు అర్హత లభించింది. జాతీయ స్థాయి పోటీలు 20 వరకు మహారాష్ట్ర లోని చంద్రాపూర్‌లో జరుగుతాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న జట్టుకు ప్రాతినిధ్యం వహించిన నీలిమ, సరిత, సంధ్య, బాబక్‌తో పాటు పాఠశాల పి.ఇ.టి విద్యాసాగర్‌ను హెచ్. ఎం వసంతలను పాఠశాల కరస్పాండెంట్ ప్రభాదేవి అభినందించారు.

**వార్త**
**తేదీ 24-11-1999**

**25/99**

### ఖోఖో, పుట్‌బాల్, అథ్లెటిక్స్, హాకీ జట్ల ఖరారు:

(స్పోర్ట్స్ కంట్రిబ్యూటర్) నిజామాబాద్, నవంబర్ 26 (న్యూస్‌టుడే): రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడా పోటీలకు ఖోఖో, పుట్‌బాల్, అథ్లెటిక్స్, హాకీ జట్ల ఎంపిక పూర్తయింది. గురు, శుక్ర వారాల్లో మినీ స్టేడియంలో జరిగిన ఎంపిక కార్యక్రమంలో జిల్లా జట్లు ఖరారయ్యాయి. ఖోఖో, ఫుట్‌బాల్ పోటీల ఎంపిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె. నర్సయ్య డి.ఎఫ్.ఎ. సభ్యులు అశోక్‌రావు, బి. నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రపోటీలకు ఎంపికయిన క్రీడాకారులు జాబితాలను జిల్లా క్రీడా మండలి పర్సన్ ఇన్‌ఛార్జి బాస్కెట్‌బాల్ కోచ్ పాటిల్ విజయ్ సిన్హా శుక్రవారం రాత్రి ప్రకటించారు.

ఖోఖో జట్టు బాలుర విభాగంలో.......... మనోజ్ (విజయ్ హైస్కూల్ నిజామాబాద్)లు ఎన్నికయ్యారు.

**ఈనాడు**
**తేదీ 27-11-1999**

**26/99**



VIEWS OF ALUMNI

## ABOUT MY SCHOOL



Sweet memories of morning assembly.... lunch with friends... teachers concern.... colourful talent show... can't be forgotten.

I thank my school... I thank my teachers who encouraged me.

**Swetha**
**M.C.A, III Year**
**D/o Sri Suresh Babu**
**Batch : 1997-98,**
**Adm.No.1136**

*Madam,* May 4, 2005

Today I have read about your school in 'TNIE' supplement 'school'. Glad to note it's a school managed by all women. Mother is the first teacher. She teaches us our first words. We learn most of our elementary vocabulary through her.

And the drawings of your students impressed me much and prompted me to write to you. I want to congratulate you, your staff and the students. Please convey my good wishes to them.

About me, I am a Retired Govt. Jr. College, Principal, 79 years, visited Washington DC three times, regular broadcaster in AIR, Vijayawada and Book writer etc.

Thanking you,

Yours sincerely,

**Dr. R. Janardana Rao,**
MIG - 72, APHB Colony,
Machilipatnam - 521 001 - A.P.

P.S:
The photos on Krishna Jayanthi and school day speak well of you.

### క్రిభ్‌కో గ్రామీణ కబడ్డీ పోటీల విజేత ట్రాన్స్‌కో:

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 19 (న్యూస్ టుడే): కర్షక్ భారతి సహకార సంస్థ (క్రిబ్‌కో) నిర్వహణలో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో .........మహిళల విభాగంలో విజయ్ హైస్కూల్ నిజామాబాద్ ఛాంపియన్ సాధించగా, ఆర్మూర్ విజయ్ హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు శుక్రవారం సాయంత్రం జరిగిన ముగింపు ఉత్సవంలో బహుమతులందజే శారు.

ఈనాడు
తేదీ 20-1-2000

1/00



### అటు అట్టహాసం ఇటు ఆత్మవిశ్వాసం



నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 26 (ప్రభాతవార్త): ఈ ఏడాది జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటయిన అతి తక్కువ అంశాలతో కూడిన బాల బాలికల విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి. గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ పెరెడ్ గ్రౌండ్స్‌లో బుధవారం జరిగిన క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న బాలలు చూడముచ్చటైనా వస్త్రాల్లో పుష్పగుచ్ఛాలతో, జాతీయ పతాకాలతో పట్టణ ప్రజలను ముగ్ధులను చేశారు.... ................ విజయ్ హైస్కూల్ కు చెందిన భారతమాత వేషధారణలోని చిన్నారి'వందేమాతరం' అంశంతో అట్టహాసం, ఆత్మవిశ్వాసం ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకుంది. బాల బాలికలు ధరించిన వర్ణ రంజిత వస్త్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి........... చక్కని ప్రదర్శన ఇచ్చిన బాల బాలికలకు జిల్లా కలెక్టర్ శశాంక్ గోయల్ అభినందించి బహుమతులను అందజేశారు. విజేతల ప్రకటనలతో జిల్లా విద్యాశాఖాధికారి వ్యవహరించిన తీరు పట్ల ప్రేక్షకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

వార్త
తేదీ: 27-1-2000

2/00

### రాష్ట్రస్థాయి స్పోర్ట్ష్ స్కూల్ పరీక్షలకు 13మంది ఇందూరు విద్యార్థులు:

నిజామాబాద్ స్పోర్ట్స్ 17 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట ప్రవేశానికి జిల్లాస్థాయిలో ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో మూడవ తరగతి, నాలుగవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో జిల్లా నుంచి కేవలం 13 మంది ఎంపికయ్యారు....... ఎంపికైన క్రీడాకారులు 3వ తరగతికి చెందిన ప్రభూసింగ్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)......... 4వ తరగతి విద్యార్థులు పి. శ్రీనివాస్ రెడ్డి (విజయ్ పబ్లిక్ స్కూల్, ఆర్మూర్) తదితర విద్యార్థులు ఎంపికయ్యారు.......ఎంపికైన బాల బాలికలకు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు మార్చి 10,11 తేదీల్లో లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి తెలిపారు.

వార్త
తేదీ 18-2-2000

4/00

### జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు తెలంగాణ జట్లు:

కరీంనగర్, ఫిబ్రవరి 13 (న్యూస్ టుడే-స్పోర్ట్స్): గోవాలో బుధవారం నుంచి అయిదు రోజుల పాటు జరిగే 15వ జాతీయస్థాయి సబ్-జూనియర్స్ ఖో-ఖో పోటీల్లో పాల్గొనే తెలంగాణ బాల, బాలికల జట్లను తెలంగాణా ఖో-ఖో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సదానందం మంగళవారం తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు........ సింధూజ (నిజామాబాద్) ఎంపిక కాగా ఈ జట్టుకు మేనేజర్ కె. అనిత, కోచ్‌గా ఎం.వి సుబ్బారెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు.

ఈనాడు
తేదీ 14-2-2000

3/00



### సి.వి. రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: కలెక్టర్



జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విజయ్ హైస్కూల్, నిజామాబాద్ విద్యార్థులకు సోమవారం జ్ఞాపికలు బహూకరిస్తున్న కలెక్టర్ శశాంక్‌గోయల్.

#### జాతీయ సైన్సు దినోత్సవ పోటీల విజేతలు వీరే:

ఖిల్లా, ఫిబ్రవరి 28 (న్యూస్‌టుడే): విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకొని శాస్త్రవేత్త సి.వి. రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక్ గోయల్ ఉద్భోదించారు. జిల్లా సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవాల ముగింపు సమావేశం సోమవారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు........ జాతీయ సైన్స్ దినోత్సవాలను పురస్కరించుకొని క్విజ్, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు కలెక్టర్ బహుమతులను అందజే శారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి టి. చంగయ్య, జడ్.పి సి.ఇ.వో ప్రభాకర్‌రావు, డిపెప్ అధికారి జగదీశ్వర్ గౌడ్, కామారెడ్డి డి.ఎఫ్.ఒ. కుకేత్రి, పి.ఇ.ఓ సైన్స్ సెంటర్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ సెంటర్ నిర్వహించిన....... క్విజ్‌పోటీలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా పి.వి.కే. శ్వేత (విజయ్ హైస్కూల్)......... వక్తృత్వ పోటీల్లో మొదటి బహుమతి కె.ఎస్.కె. కౌశిక్ (విజయ్ హైస్కూల్) ....... ఉన్నత పాఠశాల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా వంశీకిరణ్ (విజయ్ హై స్కూల్): వక్తృత్వ పోటీలలో మొదటి, ద్వితీయం, తృతీయం బహుమతులను వరుసగా ఉమంగ్ పటేల్ (విజయ్ హైస్కూల్) గెలుచు కున్నారు.

ఈనాడు
తేదీ: 29-2-2000

5/00

## *About the promoter....*



ఆమె సునిశిత పరిశీలనా దృష్టి - సుశిక్షితుడైన సైనికుడిలాంటిది...
ఎదుటివాళ్ళని ఎప్పుడూ పనిలో అప్రమత్తులుగా ఉండేలా చేస్తుంది !

-కె.యస్. దివాకర్.